భార్యస్థానాన్ని కోరిన ప్రేయసి కోరికను ఆయన మన్నించాడా?

# అవతారిక




సిస్టెంట్ తెచ్చి పెట్టిన పోస్టు చూస్తూ ఓ లెటర్ దగ్గర ఆగాడు దర్శకుడు మహర్షి.

దూర్వాస్ గారికి,

ఆ సంభోదన చూస్తూ అతడి భృకుటి ముడివడింది. ఎప్పటిదో ఓ జ్ఞాపకం అస్పష్టంగా కదలాడింది.

"కోపమంతా ఆ ముక్కుమీదే ఉంటుంది కదూ....! ఇప్పటికీ అంతేనా....?మనం కలిసినన్ని రోజులూ ఆ కోపమే తినేసేది గుర్తుందా...?"

కెమెరాలో కటకం సర్దితే దృశ్యం స్పష్టమయినట్లు అతడిలో జ్ఞాపకం సర్దితే గతం స్పష్టమయ్యింది.


'మానసి' అనుకున్నాడు.

"ఎక్కడి హౌరా...ఎక్కడి హైదరాబాద్. ..ఎక్కడి పదేళ్ళు...? మీరు నాకు మరీ ఇంత దూరం అయిపోతారనుకోలేదు. ఇన్నేళ్ళ తరువాత మీ దరి కొన్నాళ్ళు వసించవస్తున్న నా కోపం మీ ఇంటి తలుపు తెరుస్తారనే నమ్మకంతో వివరాలు వస్తే ఉత్తరంలో...."

క్రిందను సంతకం ఉంది.

అతడి కళ్ళ ముందు పదేళ్ళ గత కదిలింది.

'హాయ్ సంతూ...' ఇరవై మూడేళ్ళ సంతూర్ పక్కనొచ్చి కూర్చుంది. పద్దెనిమిదేళ్ళ మానసి. ప్రక్కప్రక్క ఇళ్ళే అయినా అతడికి ఆ అమ్మాయికి మొదాదిగానే పరిచయం. అప్పటివరకూ ఎక్కడో దూరంగా రెసిడెన్షియల్ కాలేజీలో చదువుకుని వచ్చిన అతడికి ఊర్లో చెప్పుకో దగ్గ స్నేహితులు లేకపోవడంతో తరచూ ఇంటి



కొచ్చే ఆ అమ్మాయితో తొందర్లోనే చనువు ఏర్పడింది.

'ఏమిటవి...?'అతడి ఎదర ఫోటోలు చూసి అడిగింది మానసి.

'కాలేజి రోజులు'....జవాబిచ్చాడు

'లేడీ డేస్‌లో కాలేజీ డేస్ తలచుకు తృప్తి పడుతున్నారా...అంత బోర్‌గా అనిపిస్తే ప్రక్కనే లేడీని నేనున్నాను జోడీ కట్టవచ్చుగా...' కన్నుగీటి నవ్వింది మానసి.

'కాసేపు నోరు మూస్తావా..?' కసురుకున్నాడు సంతూర్.

అతడికి ఆ అమ్మాయి బలహీనత తెలుసు. తను ఎక్కువసేపు సీరియస్‌గా వుండటం చూడలేదు. ఏదో ఒకటి మాట్లాడి ఎంగేజ్ చేస్తుంది. సాధారణంగా తక్కువ మాట్లాడే వాళ్ళకి ఒంటరిగా ఉన్నప్పుడు ఎక్కువ మాట్లాడి తమని ఎంగేజ్ చేసే వాళ్ళుంటే ఆ కంపెనీ వదులుకోవాలనిపించదు. అందుకే అతడికి ఆ అమ్మాయంటే ఇష్టం. ఆ అమ్మాయినేమో అనకూడదనే

అనుకుంటాడు.

కాని, ఆమె తనపై యిచ్చిన చనువు అతడితో అలా మాట్లాడిస్తుంటుంది. అతను ఊహించునట్టుగానే ఆమె మాట్లాడింది.

'అబ్బ....ఫోటోలు ఎంత బావున్నాయో ...ఒకటిని మించి ఒకటి...మీరే తీసారు...!'

అతడిలోని ఛాయాగ్రాహకుడు ఆమెను అనుగ్రహించాడు.

'సూర్యోదయంలా ఉంది ఎక్కడ ఇది.. ...?' అడిగింది.

'డార్జిలింగ్.....' చెప్పాడు.

'ఇది....?'

'కాంచనగంగ....మంచుపర్వతం'

'అదెక్కడ....?'

'అక్కడే...'

'ఏమిటి అక్కడ ప్రత్యేకత...?'

'తూర్పున మేఘాల తెలిమబ్బులు దుప్పటి క్రింద సూర్యుడు పసికందులా ఒళ్ళు విరుచుకుంటుంటే పానుపుగా మలిగిన ఆకాశం సప్తవర్ణాలంకృతి అయి బాలభానుని ఎర్రెరని నిద్ర కళ్ళు రుధిరకాంతులు పశ్చిమాన మంచుశిఖరంపై పసిడి పసిమి మిసిమి అలిమి మేలిమి గొలుసు ఎటు వీక్షించాలో విచక్షణ నేర్పని వివక్ష'.

అతడి వర్ణనకు ఆమె కళ్ళ ముందు ఓ అద్భుతం కదిలింది.

'నన్నెప్పుడైనా తీసుకెళ్తారా అక్కడికి...' ఆశగా అడిగింది.

అతడు కొద్దిగా చకితుడై తరువాత అన్నాడు...'పెళ్ళయ్యాక మీ ఆయనని అడుగు'

'అందుకేగా మిమ్మల్ని అడిగింది. ప్రకృతిని గూర్చి అంత అద్భుతంగా అర్థం చేసుకున్న పురుషే ప్రకృతి స్త్రీకి చెందుతుందంటారే...ఈ స్త్రీ హృదయాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారే'...మనసులో అనుకుని 'మీరు ఫోటోలు బాగా తీస్తారా...' ఫోటోలు చూస్తూ సాలోచనగా అడిగింది మానసి.

'చూస్తున్నావుగా...' జవాబిచ్చాడు సంతూర్.

'నాకెప్పటి నుండో ఓ కోరిక నన్ను నేను అందంగా చూసుకోవాలని....తీస్తారా' అడిగింది.

'అలాగే....ఈ సారెప్పుడైనా....' కాజుయల్ గా అన్నాడు సంతూర్.

'ఎప్పుడైనా కాదు....ఇప్పుడే...' పట్టుపట్టింది.

'ఎప్పుడంటే అప్పుడనటానికి కెమెరాలో ఫిల్మ్ ఉండవద్దా...' నవ్వాడు.

'లేదా...' జాలిగా అంది.

ఆమెనలా చూసిన అతడికి అబద్ధం చెప్పాలనిపించలేదు...'ఉందనుకో.'

'అయితే తియ్యండి.....ఇప్పుడే ఈ రోజే.'

'ఈ రోజే అంటున్నావ్....ఏమిటంత స్పెషల్...?'

'ఈ రోజు నా పుట్టినరోజు.'

'అయ్యో చెప్పలేదేం...మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే....అందుకేనా ఈ పదహారణాల తెలుగుదనం...పట్టుపరికిణీ.. జుట్టుకు సాంబ్రాణీ, చేతికి కంకణాలు,

చెవికి జూకాలు.

ఆమె క్షణం సిగ్గుపడింది. తరువాత తన పరంగా అతడి ఆ మాత్రం గుర్తింపుకే పులకించిపోయింది. నిజానికి తన వేషం చూసి చూడగానే అడుగుతాడనుకుంది. అలా కాసేపు అడిగించుకుని పుట్టినరోజు సంగతి చెప్పదాం అనుకుంది. అతడు అదేం గుర్తించినట్టు కన్పించడంతో ఫోటో పేరు చెప్పి ఓ అవకాశం సృష్టించుకుంది. ఇక్కడ ఆమెకు ఫోటో తియ్యించుకోవడం సరదా కాదు. తనని అతడికి నిశితంగా చూపించు కుందామనే ఒక వంక.

అతడి కెమెరా ముందు ఆమె మోడల్ లా నిల్చుంది. ఉత్త ముఖానికి కొన్ని సింగిల్స్ క్లిక్ చేశాక బస్ట్ దగ్గరకొచ్చేసరికి ఆమె ఎడమవైపు ఏంగిల్ లో స్టైప్ పెట్టిన పైట క్రింద ఉబికిన గుండె సొంపు రవిక ఒంపులో నింపుగా నిగారించడం చూసి ఆ సౌందర్యాన్ని ఆఘ్రాణించటం కోసం కెమెరాలో తెచ్చుకున్నాడు.

ఫ్రేమ్ లో ఆమె వక్షం ఉచ్ఛ్వాసనిశ్వాసలకు ఉబ్బిగుబ్బవుతుండటం చూసి నిబ్బరంగా ఉండలేకపోయాడు. చటుక్కున కెమెరా లోంచి కన్నుతీసి ఆమెకేసి చూశాడు.

'ఏమిటి...పోజు బాలేదా...?' అదంతా తెలియని ఆమె అమాయకంగా అడిగింది.

అతడు తేరుకుని 'కొంచం సర్దుకో'...చెప్తాడు.

ఆమె పైట స్టైప్ సరి చూసుకుని రెడీ అన్నట్టు చూసింది.

'అదికాదు...' అతడికెలా చెప్పాలో అర్థంకాలేదు.

ఆమె తననోసారి చూసుకుని 'ఏంటి'? అడిగింది.

అతడు సైగచేసి చెప్పాడు.

'ఏంటో...నాకేం అర్థం కావడం లేదు.. .మీరే సర్దండి...' దగ్గరికొచ్చింది మానసి.

సంతూర్ కొద్దిగా తటపటాయించి

## సంపాదన



"బయటికెళ్ళి సంపాదించు, తెలుస్తుంది" అన్నాడు కోపంగా భర్త.''

"అంత సంపాదించాలంటే బయటికెందుకూ? ఇంట్లో వుండే సంపాదించగలను, మీకిష్టమయితే.'' అంది భార్య అలవోకగా!. అంబిక (హైదరాబాద్)

కెమెరా ప్రక్కన పెట్టి ఆమె వక్షంపై పడా పైటను ప్రక్కకులాగి వక్షాన్ని కప్పి ఓ చోట పైటను పరికిణీకి సేఫ్టీపిన్‌తో గుచ్చబోతుంటే అతడి చేతివ్రేళ్ళు ఆమె నడుము వంపులో వీణ మీటినట్లయ్యి పరవశంతో ఆమె శరీరం గగుర్పొడిచింది. అప్రయత్నం గానే ఆమె అతడి చేతిని పట్టుకుంది. ఆ ప్రక్రియలో సేఫ్టీపిన్ అతడి చేతిలో దిగబడి ంది.

'అ.....బ్బా......' బాధను నొక్కిపట్టా డు సంతూర్.

ఆమె అతడి చేతిని వదిలేసింది. అతడి వ్రేలికి చిందిన రక్తాన్ని చూసి అసంకల్పితం గానే అతడి వ్రేలిని నోట్లో పెట్టుకుంది. అతను తన చేతిని వెనక్కు తీసుకోబోయా డు. ఆమె వదల్లేదు. నిమిషాలు నిశ్శబ్దంగా దొర్లుతున్నాయి. అతడి వ్రేలిలో రక్తం స్రవించడం ఆగిపోయి ఉంటుంది. ఆమె అతడి చేతిని వదిలే ప్రయత్నం ఏం చెయ్యలేదు.

అతడు ఇబ్బందిగా కదిలాడు. నిబ్బరంగా ఉందామనుకునానడు. మెల్లమెల్లగా అతడి కాన్షస్ పట్టు తప్పుతోంది. ఆమె కాన్సంట్రే షన్ అంతా అతడి వ్రేలి దగ్గరే ఉంది. ఇద్దరిలోనూ ఏదో మార్పు ఏదో విద్యుత్ అతడిలోంచి ఆమెలోనికి ప్రవహిస్తున్నట్టు అతడిలోని శక్తంతా ఆమె అపహరిస్తున్నట్టు ఆమెలో కోరిక బలం పుంజుకుంది. అతడి వివేకం బలహీనపడిపోతుంది. జరుగుతున్నదే మిటో ఇద్దరికీ తెలుస్తూనే వుంది. కాని థ్రిల్ భయాన్ని డామినేట్ చేసేస్తుంది. ఆమెకైతే ఆ స్థితిలోంచి అస్సలు

అని లేదు. అలా అని ఆమె అనుభవం కోసం అర్రులు చాచి ఉందని కాదు. అతడంటే చచ్చేంత ఇష్టంతో పిచ్చిపడిపోతో ంది. అతడిలో చెప్పుకోదగ్గ ప్రత్యేకత ఏం లేకపోవచ్చు. కానీ, ప్రత్యేకంగా ఆమె మనసుకు నచ్చటమే అతడి ప్రత్యేకత. కొంత మంది స్త్రీ పురుషుల్లో ఏ ప్రత్యేకతా ఉండదు. కాని మనసుకు నచ్చితే ఒకరికొక రు ప్రత్యేకంగానే అనిపిస్తారు. ఒకరికోసం ఒకరు ఏదైనా చెయ్యడానికి సిద్ధపడతారు. అలాంటిదే ఇది కూడా.

కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగ అతడు అలా ముగ్గులోనికి దిగటాన్ని జాగ్రత్త గా ఉపయోగించుకుని అతడిని కర్తను చేసి క్రియను జరిపించి కర్మఫలం పొందటం వేపు నడిపించింది.

కాసేపటికి....ఆమె కళ్ళలో రిలాక్సేషన్ ...అతడి కళ్ళలో రిగ్రెషన్...

ఆమె నెమ్మదిగా లేచి బట్టలు సర్దుకుని వెళ్ళిపోయింది. ఆ వెళ్ళటం మళ్ళీ కనిపించ లేదు. కాని అతడి పేరు పదిమంది నోట్లో వినిపించింది.

అతడిని సాధించుకున్నానన్న ఆనందం లో జరిగింది చెప్పేస్తే అతడినిచ్చి పెళ్ళి చేసేస్తారనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో తల్లి దగ్గరికె ళ్ళి డిఫెన్స్ కోరింది మానసి.

ప్రేమను ప్రేమగా స్వీకరించి ప్రేమిం చిన వాడిని దక్కించుకోవడానికి కొద్దిగా అడ్వాన్సయ్యి ఆ అమ్మాయి చాలా తప్పు చేసింది. జరిగింది బయటకు చెప్తితే పెళ్ళి జరగకపోగా తామిద్దరి వ్యక్తిత్వం కించపరచబ

డుతుందని ఆ అమ్మాయి ఆలోచించలేకపోయింది.

ఆ ఇద్దరిని గూర్చిన ఆ భావంతోనే ఆ అమ్మాయి అభిప్రాయాన్ని ఒప్పుకోలేక జరిగిన తప్పుని కొనసాగనివ్వకుండా తెరవేస్తూ 'మాయచేసి ఆడపిల్లల్ని వలలో వేసుకునే మోసగాడి'గా సంతూర్‌ని చెప్పుకుంది ఆమె తల్లి.

జరిగిన దాంట్లో తన తప్పు ఎంత వరకూ తెల్సుకోలేక ఒక్కసారి ముట్టుముట్టిన అపవాదుని ఎదుర్కొని నిలబడలేక ఒక రకమైన అభద్రతా భావంతో పలాయనం చిత్తగించాడు సంతూర్.

ఎంత జ్ఞాని అయినా మెదడు అధీనంలో లేకపోతే పూర్తి అజ్ఞాని. అతడు తను చదువుకున్న విషయం మరచిపోయాడు. కెమెరాలు మోసాడు. క్లాప్‌లు కొట్టాడు. ఛీ అనిపించుకున్నాడు. ఛీత్కరింపబడ్డాడు. నేను అనే అహం విడిచిపెట్టాడు. సహనం వహించాడు. సహవాసం పొందాడు.

అయిదేళ్ళు.

'మగాడి ప్రతి విజయం వెనుక ఆడది ఉంటుందో లేదో తెలియదు కాని మగాడి ప్రతి అపజయం ముందు ఆడది ఉంటుంది. ఎవరో రచయిత వ్రాసిన మాటలకు పేరడీ రాసుకున్నాడు. 'మగవాడి ప్రతి విజయం వెనుక కసి, పట్టుదల ఉంటుంది. మగవాడి ప్రతి అపజయం ముందు గుడ్డి నమ్మకం ఉంటుంది.'

మరో అయిదేళ్ళు.

అసిస్టెంట్ నుండి అసోసియేట్, అసోసియేట్ నుండి కో డైరెక్టర్, కో డైరెక్టర్ నుండి డైరెక్టర్.

మొత్తంగా పదేళ్ళు.

అతడిలో సంతూర్ చచ్చిపోయాడు. అతడిప్పుడు పూర్తి క్రొత్తమనిషి. మహర్షి.

ఫోన్ మ్రోగింది.

గతంలోంచి ఇహంలోనికి వచ్చాడు మహర్షి.

ఫోన్ ఎత్తి 'హల్లో' అన్నాడు.

## పొడవైన బ్రిడ్జ్

ప్రపంచంలోకెల్లా అతిపొడవైన రివర్ బ్రిడ్జ్ మనదేశంలోనే ఉంది. గంగానదిపై పాట్నా వద్ద నిర్మించబడిన "మహాత్మాగాంధీ సేతు" అన్న బ్రిడ్జే ప్రపంచంలో కెల్లా అతి పొడవైనది. ఈ బ్రిడ్జి పొడవు 5,575 మీటర్లు. దీని నిర్మాణానికి అయిన ఖర్చు సుమారు 300 కోట్లు ఈ బ్రిడ్జి నిర్మాణానికి పట్టిన సిమెంట్ 90,000 టన్నులు. 1982 మార్చిలో ఈ బ్రిడ్జి ప్రారంభింపబడింది.



'సంతూర్ ఉన్నారా?' ఆడగొంతు.

'ఎవరు...మానసి...' పలకరించాడు.

'పదేళ్ళ తరువాత...ఫర్లేదు...బానే గుర్తుపట్టారు...' ఆమె నవ్వింది.

'అదేం గొప్ప కాదులే....ఇప్పుడు నన్నిలా పిలిచేవాళ్ళెవరూ లేరు'....కాజువల్‌గా చెప్పి 'ఎక్కడి నుండి'...అడిగాడు.

'ఇక్కడి నుండే....నాంపల్లి.....వచ్చి పికప్ చేసుకుంటారా...పేకప్ చేసుకుని వెనక్కు వెళ్ళిపోతుంటారా...?'

'వస్తున్నాను....' ఫోన్ పెట్టి లేచాడు మహర్షి. అప్పుడు సమయం రాత్రి ఎనిమిది గంటలు.

స్టేషన్ ఖాళీగా వుండటం వల్ల ఆమెను సులువుగా గుర్తుపట్టాడు.

మసబ్‌ట్యాంక్ దాటి కారు బంజారా హిల్స్ వైపు వెళ్తుండగా ఆమె మాట్లాడింది.

'డైరెక్టర్ అయ్యారంటే ఏదో బోల్డ్ లైఫ్‌లో ఉంటారనుకున్నాను. అప్పటిలానే ఉన్నారు. కాకపోతే మనిషిలో చార్మ్ బాగా కనిపిస్తుంది.

'నీలో కూడా మార్పేం ఉన్నట్టు లేదు. అప్పటికంటే స్లిమ్‌గా ఉన్నావు' చెప్పాడు.

తనని వర్ణించి అతడి ఆ మాత్రపు గుర్తింపుకి ఆమె హృది నర్తించింది.

'పెళ్లి'...అడిగింది.

'అవసరం అనిపించలేదు' మాట మారుస్తూ 'ఎంతమంది పిల్లలు?' అడిగాడు.

'ఇద్దరు..బాబు, పాప. సంతూర్, సితార మీకు వచ్చిన పేర్లే.

'మీ ఆయన బావున్నారా? అడిగాడు.

'ఆ....'

'ఎలా వచ్చావు ఇక్కడికి?'

'పిల్లలు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్నారు. ఆయన నెలరోజులు ట్రయినింగ్‌కని ఢిల్లీ బయలుదేరితే హైదరాబాద్‌లో ఫ్రెండు ఉందని నేనిటు వచ్చాను.

మాటల్లోనే ఇల్లు వచ్చేసింది.

'ఇల్లు బావుంది. ఒక్కరికి ఎక్కువేమో కదా..' ఇల్లంతా చూసి అంది మానసి.

'గ్లార్ ఫీల్డు కదా తప్పదు...' చెప్పి ఆమె ఉండటానికి గది చూపించాడు మహర్షి.

స్నానం చేసి నైటీ వేసుకోబోయి అతడికి ఇష్టం ఉండదని పక్కాగా చీర కట్టుకుని వచ్చింది మానసి. భోజనం ముగించాక చాలా రాత్రి వరకూ అవి ఇవి మాట్లాడుకుని 'గుడ్‌నైట్' చెప్పి తన గదివేపు వెళ్ళబోతే ఆమె అతడి వెంట నడిచింది.

అతడు బెడ్‌పై కూర్చోబోతూ వెంట వచ్చిన ఆమెను చూసి 'ఏమిటి...ఒంటరిగా పడుకోవడం అలవాటు లేదా?' అడిగాడు.

'అవునన్నట్టు చూసింది మానసి.

'నీపై నీకు కంట్రోల్ ఉంటే ఫర్లేదు...పక్కనే పడుకోవచ్చు' చెప్పాడు మహర్షి.

నిద్రలో ఏ అర్థరాత్రో ఏమరపాటుగా వేసినట్లు కావాలనే ఆమె అతడిపై చెయ్యి వేసింది. అతడు ఆమె చేతిని ప్రక్కకు జరిపి ఇదిదరి మధ్య తలగడ సర్దాడు.

తెల్లారి లేస్తూనే ఆమె నిష్కారమాడింది

'ఏమిటి మీ తారల ముందు మేం అవతారాల్లా కనిపిస్తున్నామా?'

'కాదు...అవతారికలా...నీ జీవితానికం టూ ఓ క్రమం ఉంది. ఆ పేజీలు అలా తిరగబడితేనే బావుంటుంది. మధ్యలో ఈ ఎల్లో పేజీలు వద్దు' సున్నితంగా చెప్పాడు.

నెల రోజుల తరువాత అతడి నుండి వీడ్కోలు తీసుకుంటూ కన్నీటి మధ్య గుండెలో కల్మషాన్ని కడిగేస్తూ అంది మానసిక

'మన స్నేహాన్ని రహస్యంగా దాచవలసిన పనిలేదిక....ఈసారి మావార్ని, పిల్లల్ని, వెంటపెట్టుకు వచ్చి మిమ్మల్ని పరిచయం చేసుకుంటాను. ఈ బంధుత్వాన్ని మన్నిస్తారుగా...'

అతడి అంగీకారాన్ని సూచిస్తూ గార్డ్ పచ్చజెండా ఊపాడు.



డిజైన్: ఆర్. తారా బాలకృష్ణ (హైదరాబాద్)